SRIVATSHAVA
CHITS PVT. LTD.

శ్రీవత్సవ చిట్స్ · 1995 నుంచి

# మా చిట్టీ స్కీమ్‌లు

**ప్రచురించిన షెడ్యూల్‌లు**
అక్టోబర్ 2026

| స్కీమ్ | నెల చందా | సభ్యులు · నెలలు | నెలకు అతి తక్కువ* | మొత్తంగా కట్టేది* | చివరి నెల చేతికి వచ్చేది* |
|---|---|---|---|---|---|
| **₹ 5 లక్షలు · 25 నెలలు** | ₹ 20,000 | 25 · 25 | ₹ 15,000 | ₹ 4,50,600 | ₹ 4,75,000 |
| **₹ 5 లక్షలు · 40 నెలలు** | ₹ 12,500 | 40 · 40 | ₹ 8,750 | ₹ 4,31,405 | ₹ 4,75,000 |
| **₹ 10 లక్షలు · 25 నెలలు** | ₹ 40,000 | 25 · 25 | ₹ 30,000 | ₹ 8,85,620 | ₹ 9,50,000 |
| **₹ 10 లక్షలు · 40 నెలలు** | ₹ 25,000 | 40 · 40 | ₹ 17,500 | ₹ 8,56,295 | ₹ 9,50,000 |
| **₹ 25 లక్షలు · 25 నెలలు** | ₹ 1,00,000 | 25 · 25 | ₹ 75,000 | ₹ 22,28,220 | ₹ 23,75,000 |
| **₹ 25 లక్షలు · 40 నెలలు** | ₹ 62,500 | 40 · 40 | ₹ 43,750 | ₹ 21,01,665 | ₹ 23,75,000 |

**గమనిక:** * మేం ప్రచురించిన షెడ్యూల్‌ల నుంచి తీసుకున్న సుమారు అంకెలు; వాస్తవ మొత్తాలు ప్రతి నెల వేలంపై ఆధారపడి ఉంటాయి. చివరి నెల చేతికి వచ్చేది = చిట్టీ విలువలో నుంచి 5% కంపెనీ కమిషన్ తీసివేయగా మిగిలేది; కమిషన్‌పై 18% జీఎస్‌టీ వర్తిస్తుంది. ప్రతి స్కీమ్ పూర్తి నెలవారీ షెడ్యూల్ మా వెబ్‌సైట్‌లో, విడిగా PDFగా కూడా అందుబాటులో ఉంది.

**1 · స్కీమ్‌లో చేరండి**
చిట్టీ కాలం పూర్తయ్యే వరకు ప్రతి సభ్యుడూ ప్రతి నెలా ఒకే చందా కడతారు.

**2 · నెలవారీ వేలం**
ఆ నెల అందరికంటే ఎక్కువ తగ్గింపుకు సిద్ధపడిన సభ్యుడు చేతికి వచ్చే మొత్తాన్ని తీసుకుంటారు.

**3 · డివిడెండ్**
మా 5% కమిషన్ పోగా మిగిలిన తగ్గింపును సభ్యులందరూ పంచుకుంటారు; ఆ నెల అందరూ తక్కువ కడతారు.

**4 · అందరికీ అందుతుంది**
చిట్టీ కాలం ముగిసేసరికి ప్రతి సభ్యుడూ ఒకసారి చేతికి వచ్చే మొత్తాన్ని తీసుకుంటారు.

## ముఖ్యమైన వివరణలు

1. శ్రీవత్సవ చిట్స్ చిట్ ఫండ్స్ చట్టం, 1982 కింద, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ వద్ద నమోదు చేసి చిట్టీలు నిర్వహిస్తుంది. వాస్తవ డివిడెండ్‌లు ప్రతి నెల వేలంపై, చందాలు సక్రమంగా కట్టడంపై ఆధారపడి ఉంటాయి.
2. చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం, ప్రతి స్కీమ్‌కు పూర్తి చిట్టీ విలువను రిజిస్ట్రార్ పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉంచుతాం. స్కీమ్ ముగిసి సభ్యులందరికీ చెల్లించిన తర్వాతే అది విడుదలవుతుంది. ఈ పూచీకత్తు డిపాజిట్ బీమా కాదు.
3. 1వ నెలలో వేలం ఉండదు, డివిడెండ్ ఉండదు: చిట్ ఫండ్స్ చట్టంలోని సెక్షన్ 21 అనుమతించినట్లుగా, ఫోర్‌మన్‌గా కంపెనీ మొదటి చిట్టీని ఎలాంటి తగ్గింపు లేకుండా పూర్తిగా తీసుకుంటుంది. సభ్యులు పూర్తి వాయిదా కడతారు.
4. 5వ నెల కంపెనీ నెల: ఆ నెల చిట్టీ కంపెనీ సొంత టికెట్‌కు వెళ్తుంది, వేలం ఉండదు, సభ్యులు పూర్తి వాయిదా కడతారు.
5. మా బై-లాస్ ప్రకారం కంపెనీ కమిషన్ చిట్టీ విలువలో 5% (చట్టం 7% వరకు అనుమతిస్తుంది). డివిడెండ్ పంచే ముందు ప్రతి నెల వేలం తగ్గింపు నుంచి దీన్ని తీసుకుంటాం. చిట్టీ ఒప్పందంలో చెప్పినట్లుగా, కమిషన్‌పై 18% జీఎస్‌టీని సభ్యులు చెల్లించాలి.
6. మా వేలాలు ప్రతి నెలా మూడో, నాలుగో ఆదివారాల్లో జరుగుతాయి. ప్రతి స్కీమ్ వేలం ఈ రెండు ఆదివారాల్లో ఒక రోజున జరుగుతుంది; ఏ ఆదివారమో స్కీమ్ మొదలైనప్పుడే నిర్ణయమవుతుంది. ఆ ఆదివారం ఆఫీసు సెలవు ప్రకటిస్తే, వేలం తర్వాతి పని రోజుకు మారుతుంది.
7. ఒక నెల వేలంలో అందరికంటే ఎక్కువ తగ్గింపుకు సిద్ధపడిన సభ్యుడు ఆ నెల చేతికి వచ్చే మొత్తాన్ని తీసుకుంటారు. పాట పాడినంత మాత్రాన ఒక నిర్దిష్ట నెలలో మీకే వస్తుందని హామీ లేదు.
8. చేతికి వచ్చే మొత్తం చెల్లించే ముందు, మిగిలిన చందాలకు తగిన పూచీకత్తు ఉండాలని చట్టం చెబుతుంది. మా దగ్గర ప్రతి స్కీమ్‌కు హామీదారులు తప్పనిసరి; మీరు ఇంకా కట్టాల్సిన మొత్తాన్ని బట్టి, కంపెనీతో మీకున్న సంబంధాన్ని బట్టి, అవసరమైతే ఆస్తి పత్రాల లాంటి సహాయక పత్రాలు కూడా తీసుకుంటాం.
9. ఆలస్యంగా గానీ సక్రమంగా లేకుండా గానీ కడితే చిట్టీ ఒప్పందం ప్రకారం చార్జీలు పడవచ్చు; డివిడెండ్‌ను, పాట పాడే అర్హతను కోల్పోవచ్చు.
10. చేరడానికి మొదటి ఎనిమిది అంకెలు మాస్క్ చేసిన ఆధార్ కాపీ, ఒక ఫోటో, బ్యాంకు వివరాలు కావాలి. మీరు వ్యాపారంగా గానీ వ్యక్తిగా గానీ జీఎస్‌టీ కింద నమోదై ఉంటే, మీ జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కాపీ కూడా ఇవ్వండి; అప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కోసం జీఎస్‌టీ ఇన్‌వాయిస్‌లు ఇవ్వగలం.

SRIVATSHAVA
CHITS PVT. LTD.

11. మా ఆఫీసు గానీ మా సిబ్బంది గానీ ఫోన్, SMS, వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా మీ OTP, PIN, పాస్‌వర్డ్ లేదా కార్డు వివరాలు ఎప్పుడూ అడగరు. ఎవరైనా అడిగితే చెప్పకండి; మా ఆఫీసుకు +91 40 2306 4933 నంబర్‌లో కాల్ చేసి నిర్ధారించుకోండి.
12. ఫెమా అనుమతించినట్లుగా, ఎన్నారైలు నాన్-రిపాట్రియేషన్ పద్ధతిలో, సాధారణ బ్యాంకింగ్ మార్గాల ద్వారా (భారతదేశంలోని NRO లేదా NRE ఖాతా, లేదా బ్యాంకు రెమిటెన్స్) మాత్రమే చేరవచ్చు. చేతికి వచ్చే మొత్తం భారతదేశంలోని మీ బ్యాంకు ఖాతాలోకి మాత్రమే, సాధారణంగా మీ NRO ఖాతాలోకి, జమ అవుతుంది.

**గమనిక**

అంకెలు మేం ప్రచురించిన షెడ్యూల్‌ల నుంచి తీసుకున్న సుమారు అంకెలు; ఇవి భవిష్యత్తు డివిడెండ్‌లకు గానీ చేతికి వచ్చే మొత్తాలకు గానీ హామీ కావు; వాస్తవ మొత్తాలు ప్రతి నెలా వేలంపై ఆధారపడి ఉంటాయి. చిట్టీ అంటే సభ్యుల మధ్య జరిగే పొదుపు ఏర్పాటు; ఇది బ్యాంకు డిపాజిట్ కాదు, దీనికి డిపాజిట్ బీమా వర్తించదు. చిట్ ఫండ్స్ చట్టం, 1982 కింద నమోదైనంత మాత్రాన ఏ చిట్టీకీ, డివిడెండ్‌కూ, చేతికి వచ్చే మొత్తానికీ ప్రభుత్వం గానీ రిజిస్ట్రార్ గానీ హామీ ఇచ్చినట్లు కాదు. ఉదాహరణలు వివరణ కోసం మాత్రమే. మీరు సంతకం చేసే చిట్టీ ఒప్పందమే చెల్లుబాటు అయ్యే పత్రం, దీనికీ దానికీ తేడా ఉంటే ఒప్పందమే చెల్లుతుంది; చేరే ముందు దాన్ని జాగ్రత్తగా చదవండి. ఈ తెలుగు అనువాదం మీ సౌలభ్యం కోసం మాత్రమే; తేడా ఉంటే ఇంగ్లీష్ వెర్షన్ చెల్లుతుంది.

**ప్రశ్నలు ఉన్నాయా, లేదా చేరడానికి సిద్ధంగా ఉన్నారా?**

వాట్సాప్ +91 99630 15269 · ఆఫీసు +91 40 2306 4933 / 2306 7008 · contactus@srivatshava.com

మా ఆఫీసుకు రండి: ఇం.నం. 2-22-273, ప్లాట్ 15, ఫ్లాట్ 502, బి.ఎస్. సరోజ నిలయం, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ – 500072 (కేపీహెచ్‌బీ మెట్రో దగ్గర)

మా అన్ని స్కీమ్‌లను ప్రతి నెల వివరణతో ఆన్‌లైన్‌లో చూడటానికి స్కాన్ చేయండి: www.srivatshava.com/te/schemes/